నీడలు

రాచకొండ విశ్వనాథశాస్త్రి

పదిగంటల రాత్రి.

సూర్యం తప్పించి మిగతావారంతా గది వెనక నడవలో పడుకున్నారు. గదంతా గలీజుగా ఉంది. సర్దికట్టిన సామాన్లు అడ్డదిడ్డంగా పడిఉన్నాయి.

గది మధ్యని ఒక తాటాకుల చాపమీద ఒక పాతకాలపు సందుగుపెట్టె, మినుకు మినుకు మనే ఒక చేతిలాంతరూ ఉన్నాయి. సూర్యంకూడా ఉన్నాడు.

"పెళ్ళాం పిల్లలూ, డబ్బా డవాలా! కొన్నాళ్లు కట్టకట్టుకొని తిరగడం, చివరికి ఎక్కడో అక్కడ విడిపోడం" అనుకున్నాడు సూర్యం, సాధారణంగా అటువంటి సందర్భాల్లో అందరూ అనుకొనేట్టుగానే.

దాదాపు ఇరవై సంవత్సరాలు, ఓ కంపెనీ వారి ఆఫీసులో, ముక్కవాసన వేసేగదిలో, వెల్తురు అందని ఒక మూలని కూర్చొని టైపిస్టుగా పని చేసిన వెంకటసూర్యం ఒక ఏడాదినుంచీ ఆపని చెయ్యడంలేదు.

కంపెనీ ఉంటేకదూ, అందులో పని చెయ్యడానికి?!

ఎక్కడో ఎవడో మోసం చేస్తాడు. ఎక్కడెక్కడో, ఎందరెందరో దెబ్బ తింటారు. మంచు మాయమయినట్టుగా కంపెనీ దివాలా తీసి మాయమయింది. వెంకటసూర్యం వీధినిపడ్డాడు.

తరువాత ఈ సంవత్సరమంతా ఎలా గడిచిందో భగవంతుడెరుగును. అంతా ఒక యుగంలా నడిచింది. ఒక పీడకలలా గడిచింది.

మరింక దాని గురించి ఆలోచించి వగచి ప్రయోజనంలేదు.

"మన పరిస్థితి ఇంకా నయమే."

ఏదో మళ్ళీ ఓ ఉపాధి అంటూ ఒక ఏడాదికైనా దొరికింది. ఒడ్డున పడేసిన చేపల్లా ఇంకా కొట్టుకుంటూనే ఉన్నారు మిగతా వాళ్ళంతా.

కొత్త నౌఖరి దొరికిందన్న మాటేకాని ఎక్కడ దొరికిందంటారు?

మూడువందలమైళ్ళ దూరంలో.

ఉడుకురక్తం ఉన్నప్పుడు "ఎక్కడైతేనేం!" అనిపించేది. అప్పుడు ధీమాగా కాలం గడపగలిగేవాడు. అంతా అడ్వెన్చరస్‌గా ఉండేది. ఇప్పుడు ఏదో ఒక రస్తాని బండీ లాగడం అలవాటయిపోయింది. అందులోనూ పోయేకాలమే కాని వచ్చేకాలం కాదు. ఇటువంటప్పుడు పొట్ట చేత్తో పట్టుకొని, బండెడు సంసారాన్ని ఈడ్చుకొని, ముక్కూ మొహం ఎరగని పరాయి దేశానికి, అంతదూరానికి పోవాలంటే గుండె నీజారిపోతోంది.

ఆలోచించి వగచి ప్రయోజనంలేదు.

తిండికోసం పశువులు కొండలకైనా పోయినట్టు, కొరడవులకైనా పోసాహసించినట్టు, ఎక్కడకైనాసరే, ఎంత దూరానికైనా సరే, ఈ పిలా జల్లా, ఈ డబ్బా డవాలా, ఈ బాదరబందీ అంతా నెత్తిని వేసుకొని "అలో లక్ష్మణా" అనుకొని పోవలసిందే

కానీవయ్యా, ఏం చేస్తాం!

పనికొచ్చేవైనా మోసుకు వెళ్లలేనివన్నీ అమ్మి పారేశావు కదా. విలువగల వస్తువులకి కాళ్లొచ్చి ఏనాడో ఇంట్లోంచి నడిచి పోయేయికదా. ఆనాడు చెమటోడ్చి సంపాదించగా మిగిలినవో, ఈనాడు చెయ్యిజారి తెచ్చినవో, లేక గిన్నే ముంత అమ్మగా వచ్చినవో, ఏవో నాలుగు రాళ్ళున్నాయి కదా రేపు సాయంకాలం ఆ ఎలుగురు పిల్లలూ, నువ్వూ, నీ ఆడదీ, టిక్కెట్లు కొనుక్కొని సామాన్‌తో సహా గాడీ ఎక్కేస్తారు. ఎల్లుండి అక్కడెక్కడో దిగుతారు. ఏ చెట్టుకిందో, ఏ సత్రంలోనో మకాం పెడతావు. అక్కడ మరో చీకటి కొట్లో నువ్వూ నీ టైపుమెషీనూ తయారు.

బతకపోవు ఫరవాలేదు.

బతకపోయినా ఫరవాలేదు, నీ పెళ్లానికీ పిల్లలకీ తప్పించి.

ఇహ, నీ తరవాతివాళ్ళ మాటా అడుగుతావు?

అంతటా వినిపించే పాట విన్నావు కదూ. "ఎవరికి వారే యమునా తీరే"

రాత్రి పదిగంటలే అయింది. నిశ్శబ్దంగా ఉన్నది గది ఎర్రగా, నిశ్శబ్దంగా ఏడుస్తున్నవి గదిగోడలు. మూలనున్న సామానంతా పైకి తర్లిపోవడం చేత, ఏళ్ళతరబడి భద్రంగా దాగున్న చెత్తా చెదారం అంతా "ఎక్కడిదక్కడే, ఏం చేయాలో తోచనట్టు" ఉండిపోయింది. తారు పూసిన రెండు కిరోసిన్ రేకు



స్టేషలూ, అరువవత్సరంగా ప్రులిమిన ఒక దేవదారు పెట్టె, ఒక గోనెమూటా, కొబ్బరి తాళ్ళ మడతలలో మూలుగుతున్నాయి.

సూర్యానికి నిద్ర రావటంలేదు. అతనికి సంబంధం ఉన్నంతమట్టుకు ఆ పూరి కది ఆఖరి రాత్రి.

"ఈ పూటికి రేపు పాసెంజర్లోనూ, ఎల్లుండి మరో వూళ్లోనూ ఉంటాం. ఇవాళ, రేపు, ఎల్లుండి. ఠక్కా నడుస్తోంది. కాలం జరిగిపోతోంది" అనుకొంటూ బందుగా పెట్టె తలుపు తెరిచేడు సూర్యం.

అందులో ఏవేవో ఎన్నెన్నో కాయితాలున్నాయి. వార్తలోగాలు ఉంచవలసిన కాయితం ఏదైనా పని అందులో ఉన్నదన్నమాటే.

ఈ కాయితా లేమిటో చూసి, పనికి రాని వేవో అంటేం చిపారేయవచ్చు. అబ్బా, ఎన్ని కాయితాలున్నాయి!

నాలి పట్టినవి, పురుగులు కొట్టినవి పైకి తీస్తుంటే చాలా కాయితాలు వస్తున్నాయి.

ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు, బిల్లులు, రశీదులు, సర్టిఫికేట్లు, శాఖీలు, చిరునామాలు, పూర్తి పరిష్కారం చేసిపుచ్చుకున్న ప్రోనోట్లు, లాయర్లు పంపిన కాపీ నోటీసులు, పంపిన ప్రత్యుత్తరాల నకళ్లు, అంకెలు, పద్దులు, మనియార్డర్ల రశీదులు, శుభలేఖలు, వగైరా వగైరాలు. ఒకటే గాక దాని వెనక ఒకటే వస్తున్నాయి తీస్తూంటే.

ఇదేదో జాతక చక్రం.

సంవత్సరం, మాసం, తిథి, వారం, నక్షత్రం, నక్షత్రపాదం, ఘడియ, విఘడియ, లగ్నం, దశాశేషం.

ఎవరిదిది?

చిరంజీవి వేంకట సూర్యనారాయణ జాతక చక్రం ఇది.

పొగబట్టిన గోడలకి వేసిన సున్నం అరగా వచ్చే రంగులా పాతగా, ఎర్రగా ఉంది కాయితం. నాలుగు వైపులా పసుపు. మధ్యగా పసుపులో శ్రీకారం. శుభం శుభం.

సూర్యం పుట్టినప్పుడు తాత వేయించిన చక్రం కాబోలు. తాటాకుల మిద్దెయింట్లో, నూనెదీపం దగ్గర కూర్చొని, చుట్టకాలుస్తూ ఏ పంతులో రాసి ఉంటాడు. వాసన మాత్రం పాతవాసన వేస్తోంది.

ఎంతటి పాతమనిషి ఈ వెంకటసూర్యం!

"శ్రీ అనుపదియున్నా తెలుగు సంవత్సరముల పేర్లు" "ఊష్వాందమున్నా తెలుగు మాసముల పేర్లు" అనే మాటలే తనకి జ్ఞాపకం ఉన్నవి. సంవత్సరాలవీ, నెలలవీ, పేర్లు మాత్రం ఎగిరిపోయేయి. ఇంగ్లీషు తేదీ గుర్తుకు తెచ్చుకోవాలిప్పుడు.

పుట్టినరోజు ఎప్పుడు వస్తుందో బాగా గుర్తుంచుకొని, దానికోసం కాచుకూర్చొని, ఆ సుదినానికి స్వాగతం చెప్పి, సాగనంపిన కాలం ఏనాడో పోయింది. ఇప్పుడు అది ఏరోజో, వస్తుందో లేక వెళ్ళిపోయిందో గుర్తుకు తెచ్చుకోవాలి.

ఊఁ, అవును. యాభైయోఏడు ఆయింది సెప్టెంబరు ఇరవై దాటి. అంటే మనకి నలభై అయిదేళ్లు దాటేయన్నమాట.

కాలం జరిగిపోతోంది. కాయితం పాత వాసన వేస్తోంది. మరికొద్ది దినాలకి మనం మసలికం పుకొంటాం.

అయితే నలభైయ్యేయి దేళ్ళు ఏమి పోయాయా?

వెళ్ళేయి. వెళ్ళకేం చేస్తాయి!

జారిపోతోన్న ఈ రోజుల్ని ఎక్కడికి వెళతాయి చెప్పా.

ఏళ్ళన్నీ ఏట్లోకి వెళ్తాయి. మనమంతా కాట్లోకి పోతాం.

జాతకచక్రం చూసినట్టు కాయితాల్లోకి పోయింది. పెట్లోంచి మరికొన్ని కాయితాలు పైకి వచ్చేయి.

ఒక కవరు.

జిల్లాబోర్డు ఫ్రాంతి పోస్టాఫీసు ముద్ర

నీడలు

పక్కనే జలంధర్ కంటోన్మెంట్ పోస్టు ముద్ర. రెండవ పక్క అడ్రెసు: *AT.* 17645. నాయక్ వెంకటరమణయ్య, నెం. 7, అనిమల్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ, జలంధర్.

కవర్లోంచి లాంతరు వెలుగులోకి బయట పడుతూ వచ్చింది ఈ ఉత్తరం. పంధొమ్మిది వందల పదహారో సంవత్సరంలో సూర్యం మేనమామ సూర్యం తండ్రికి రాసిన జాబిది. "అయితే ఆ తరవాత కాబోలు, నాయన హాస్పిటలుపడడం, తరువాత చచ్చి చెడి జమేదారవడమూను"

ఈ ఉత్తరం నడుస్తోంది: "...అక్కయ్యకి పత్యం పెట్టేరు. మంచంమీంచి లేచి ఇంట్లో కొంచెం తిరగాడగలుగుతోంది. చి॥ సూర్యం స్కూలుకి వెళ్తున్నాడే కాని రెండురోజులాయి జ్వరం తగుల్తోంది. వాడికి కూడా గాలి సోకుతుందేమోనని భయపడి పోతున్నాం. ఇది ఇలా ఉండగా, మా చెల్లెమ్మ మా అమ్మని ఎందుకో రమ్మని కబురు చేసింది. నిల్చున్న పాటున మా అమ్మ అక్కడికి పరిగెట్టింది. ఇహ ఇంట్లో చాకిరీ చేసేవాళ్ళెవరూ లేరు. నా ఆడమనిషి ఎలా ఉంటేదో నీకు తెలుసుకదా. అందులోనూ దానికి ఎడపిల్ల. అందుచేత అన్నీ నేనే చూసుకొని చేసుకోవలసి వస్తోంది. నువ్వు సొమ్ము పంపిస్తున్నట్టు లోగడ రాసేవు. ఇంతవరకూ సొమ్మూ లేదు. నీదగ్గరనుంచి మరే కబురూ లేదు. ఇక్కడ పరిస్థితులు ఎంత ఇరకటంగా ఉన్నాయో నువ్వొక్కసారి వచ్చిచూస్తే తెలుస్తుంది..."



అక్షరాల నలుపు ఇప్పుడు తెలతెల పోతోంది. కాని, అప్పట్లో ఎంతో నల్లగా మెరిసిన ఈ అక్షరాల్ని చూసుకొని నాయక్ రమణయ్య ఏమనుకొని ఉంటాడు? ఊహించవచ్చు. కాని, గడచిన చిక్కుల గురించి ఇంకా ఊహలెందుకు?

ఈ ఉత్తరాల్లోని ఈ పాత విచారాలన్నింటినీ చాపమీది చరిత్రలో కలిపెయ్. అంతా కలిపి అఖర్న తగలెట్టవచ్చు.

కాయితాలకి మడతలు విడుతున్నాయి. మడతలు మళ్ళీ పడుతున్నాయి. చాపమీదికి చేరుతున్నాయి.

నాయనకి అమ్మ సాష్టాంగదండప్రణామములాచరించి వ్రాయుంపించిన ఉత్తరముల అంశములు చి॥ వెంకటసూర్యాన్ని ఆశీర్వదిస్తూ బాగా చదువుకోమని చెప్తూ నాయన రాసిన జాబులు. మూడో ఫారం క్వార్టర్లీ పరీక్షలో వచ్చిన మార్కుల లిస్టు. ఇంగ్లీషులో ఇరవై కి సైన్సులో పన్నెండు. "శనివారం మెయిల్లో వస్తాను. అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు" అని ఎవరో ఎక్కణ్ణుంచో పంపిన కార్డు. ఉద్యోగానికి దరఖాస్తు పెట్టగా వచ్చిన ఒక జవాబు. జవాబు రాని ఒక అర్జీ. ఎవరిదో అడ్రెసు. ఏవో అంకెలు. ఇదేదో శుభలేఖ.

"...చిరంజీవి వేంకట సూర్యనారాయణకు...చిరంజీవి సౌభాగ్యవతి రాజరత్నమ్మను యిచ్చి వివాహము జరిపించుటకు పెద్దలు నిశ్చయించినారు గాన, ఏతత్ శుభ ముహూర్తమునకు..."

పెద్దలు నిశ్చయించిన, ఒకనాటి నడిరాత్రి శుభముహూర్తాన్నే జరిగిన ఈ పెళ్ళి మాటకూడా తలపెట్టకూడదు.

ముసిబొగ్గులా తయారైన రాజరత్నమ్మ రామనామస్మరణ చేసుకొని ఇప్పుడిప్పుడే పడుకున్నది.

అన్ని పెళ్ళిళ్ళూ శుభముహూర్తాల్లోనే జరుగుతాయి. కాదని ఎవరన్నారు.

వరసగా కాయితాల్ని చూడ్డమే కాని పూర్తిగా చదవకుండా మరికొన్ని కాయితాల్ని తీసి కిందనిపడేసి "ఇంకా ఎన్ని ఉన్నాయి?" అనుకొంటూ పెట్టెలోకి చెయ్యిపెట్టి తీసేసరికి సూర్యం చేతిలోకి పాతఅట్ట ఒకటి వచ్చింది.

అట్టని దీపానికి దగ్గరగా పెట్టి చూసేడు సూర్యం.

'విరిగిన ఇటికలూ, రాలిన పెంకులూ తప్ప ఇంకేం ఉంటాయి' అనుకొని అడుగు పెట్టిన పాడుపడిన ఇంట్లో ఓ గదిలో గోడని రంగులపటాలు—పాతవే అనుకోండి—కనిపిస్తే ఆశ్చర్యపోయినట్టుగా ఆశ్చర్యపోయేడు సూర్యం తన చేతిలోని పాతఅట్టని చూసి.

చూసేడు. కొంతసేపు చూసేడు. మరి కొంతసేపు చూసేడు. చాలాసేపు చూసేడు.

నెలదినాల కిందట ఒక పిక్చర్ చూసేడు సూర్యం. 'మనసేమీ బాగులేదు. పోనీ కాస్సేపు సినిమాలో కూర్చొని వద్దాం' అనుకొని బయల్దేరి వెళ్లేడు. టిక్కెట్టు తీసుకొని హాల్లోకి వెళ్ళి కూర్చున్నాడు' లోపల ఎవడూ లేడు. హాలంతా శవాలకోసం ఎదురుచూసే శ్మశానంలా ఉంది. చివరికి ఎలాగైతేనేం ఓ పాతికశవాలు కాబోలు చేరేయి నెమ్మదిగా. దివ్యాదివ్యామనే థియేటర్లో చాలాసేపుదిక్కులు చూస్తూ కూర్చోగా ఆట ఆరంభించేరు. ఆరంభించేక తెలిసివచ్చింది సూర్యానికి ఆ పిక్చరు తనిదివరకు చూసిందే నని.

ఇరవైసంవత్సరాల పైచిలుకు అయుండవచ్చు, ఆ చిత్రాన్ని మొదటిసారి చూసి. అప్పట్లో అది చాలా పాప్యులర్ పిక్చర్. తిరిగి చూస్తోంటే, "ఇదేనా అప్పుడు ఎంతో బావున్నదనిపించిన చిత్రం!" అనే ఆశ్చర్యం కలిగింది.' చనిపోయినవారందర్నీ పిలిపించి తిరిగి తెరమీద కెక్కించినట్టుగా, మిక్కిలి బాధాకరంగా ఉంది.

అయ్యయ్యో ఇదేనా ఆ చిత్రం!

ఇందులో నటిస్తున్న వాళ్లు కొంతమంది బతికే ఉన్నారు. ఇప్పటికీ సినెమాల్లో నటిస్తూనాన్నరు. కాని, అప్పటికీ ఇప్పటికీ ఎంత మార్పు! ఇందులో ఎంతో పాతగా కనిపిస్తున్నారేకాని, ఎంతలేతగా ఉన్నారు! ఈ బొమ్మల్లో కనిపిస్తూన్నట్టుగా వాళ్ళిప్పుడు లేరు. మళ్ళీ ఎప్పటికీ ఉండరు. కొంతమంది ఏదోవిధంగా ఉండవైనా ఉన్నారు.

'కాని, మిగతావాళ్ళంతా ఏరీ?

రాణీగారి పెంకె తమ్ముడివేషం వేసిన కుర్రవాడే కాబోలు అమధ్య అకస్మాత్తుగా చనిపోయేడు. తాగుడువల్ల అయుండవచ్చు. రాజబిటుల్తో మాట్లాడ్డానికి సరదాపడే ఆడపిల్ల వేషం వేసిన ఆడపిల్ల ఆరోజుల్లో అందరికీ అభిమానతార. పెళ్లిచేసుకొని, మరి పికలేకుండా పోయింది. నవ్వుముఖంతో నటిస్తూన్న ఆ హీరో, ఆ సచివోత్తముడి కుమారరత్నం, అతనే ఈమధ్య ముసలి విలన్ పాత్రలు ధరిస్తున్నాడు. అష్టకష్టాలూ పడే ఆ బానిస పాత్ర ధరించినవాడు మరింక తెరమీద తిరిగి కనిపించనేలేదు. హీరోయిన్‌గా నటిస్తూన్న ఆ లేడికళ్ళ లేతపిల్లనే ఎవడో ఫిలిం ప్రొడ్యూసరు ఘోరంగా దగాచేయగా ఆమెకి ముఖం తిరిగి మతి చెడింది. దయగలవారెవరో చేరదీసి పోషిస్తున్నారు. అమాయకంగా అమిత విశ్వాసంతో పనిచేసే ఆ రాజానుచరుడి పాత్ర ధరించినవాడు ప్రస్తుతం ఈ వూళ్లోనే అడుక్కుతింటున్నాడు. మరి మిగతా వాళ్ళంతా? ఏమో ఏమయ్యారో! అంతా క్షేపికలే.

సుమారు ఇరవైసంవత్సరాల క్రితం ఆనాడు చూసినప్పుడు ఈ చిత్రమే ఎంతో బావున్నదనిపించింది. ఆనాటి రాత్రి సినెమా అయ్యాక బైటకి వచ్చేసరికి వెన్నెల తడిగా, చల్లగా ఉంది. తువ్వాలు కప్పుకొని, కథలో, హీరోయిన్నీ, సరోవరం దగ్గర దృశ్యాన్నీ తల్చుకొని నడుస్తూంటే మనసంతా వెచ్చగా కరిగింది. ఉత్సాహంతో వళ్లంతా వేడెక్కి తేలికపడింది.

కాని, ఎంతోకాలం అయ్యాక, ఎప్పటిదో అయినట్టి ఆ చిత్రాన్ని తిరిగి చూసినప్పుడు "అయ్యయ్యో" అనిపించింది. మనసుకి ఎంతో కష్టంతోచింది. ఏనాడో జరిగిపోయిన సంఘటనలో పాల్గొని ఎక్కడెక్కడికో చెదిరిపోయిన వ్యక్తులనందర్నీ బలవంతాన రప్పించి ఆ సంఘటననే తిరిగి జరిగింపించినట్టుగా ఉంది. అసలా సంఘటనే అర్థరహితం. అందులో పాల్గొన్న వ్యక్తులంతా అసమర్థులు. బొత్తిగా అనుభవం లేనివాళ్లు. వారికి చేతకాని, వారు చేయలేని పనులు వారిచేత బలవంతాన చేయించినట్టుగా ఉంది. వారుచేసే ఆక్రందనలా ఉన్నాయి వారు పాడిన పాటలు.

ఎందుకు వాళ్లనంతా అలా కష్టపెట్టడం? అర్థంలేని ఈ చిత్రాన్ని ఎందుకుతీయడం? చూసేవాళ్లు ఎందుకు చూడ్డం?

లాంతరు వెలుగులో కనిపిస్తోన్న ఆ పాతఅట్టమీది ఫోటో చూస్తోంటే సూర్యానికి అదేరీతిగా ఆలోచన వెళ్తోంది. అదేరీతిగా "అయ్యయ్యో" అనిపిస్తోంది. అదేరీతిగా కష్టంగా ఉంటోంది.

చాలా సంవత్సరాల క్రితం, ఒకరోజున, గోడని వేళ్ళాడే ఈ ఫోటో తాడు తెగి కిందనిపడింది. 'ఫ్రేం' విరిగింది. అద్దం బద్దలయింది. పిల్లలు తీసి పాడుచెయ్యకుండా రత్నమ్మ తీసి ఈ పెట్లో పడేసిఉండాలి. తను దానిసంగతే మర్చిపోయేడు.

"ఇంటర్మీడియేట్ క్లాస్, ఫస్టియర్, 1926-27"

కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14. అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడ్డు, కోయంబత్తూరుకు వ్రాయండి.

★ నీడలు ★

అని అట్టమీదఉన్న అక్షరాల్లో, అంకెల్లో, కొన్ని కనిపించకుండా పోయేయి. మిగతావి కనిపించకుండా పోతున్నాయి. అట్ట, చాలాచోట్ల, పిన్నులతో పొడిచినట్టు తూట్లు పడింది. ధూళితో నిండిన ఫోటోకాయితపు మెరుగంతా పోయింది. అంచులన్నీ పురుగు తినేసింది.

ఆ గదిలో, ఆ సమయంలో, ఆ లాంతరు వెలుగులో ఆ ఫోటోకూడా ఒక బతికి చెడ్డ మనిషిలా దీనంగా ఉంది. సాల్వేజ్ సామాన్లలోకి విసిరేసిన పనికిరాని పాత వస్తువులా ఉంది. వెలవెలపోతోంది.

ఫోటోలో ఉన్న అరవయ్యేడుగురు వ్యక్తులూ రకరకాలుగా ఉన్నారు. నవ్వుతున్నారు. నవ్వబోతున్నారు. సీరియస్‌గా ఉన్నారు. మూతులు బిగించి చూస్తున్నారు. నోళ్లు తెరచుకొని కూర్చున్నారు. అంతాకూడా వెలవెల పోతున్నారు.

సున్నంలేని గోడలమీద లాంతరు వెలుగు ఆర్చుకుపోతోంది. ఫోటో మీద కూడా అంతే. అందుచేత లాంతర్ని కొంచెం దగ్గరగా లాగేడు సూర్యం.

ఇంటర్మీడియేటు మొదటి సంవత్సరపు ఆఖరిరోజుల్లో, సెలవులముందు తీసిన ఫోటో అది.

ఎలా ఉండేవి ఆ సంవత్సరపు తొలి రోజులు ?

ఎలా ఉండడం ఏమిటి ? ఆ సంవత్సరం అంతా కూడా తొలిరోజుల్లోనే గడిచి పోయింది.

నిజంగా ఆరోజులు అంటూ ఎప్పుడైనా ఉండేవా ?

తెర. తెరవెనక తెర. దానివెనక తెర. తెరలు తెరలుగా సంవత్సరాలు జరిగి పోయేయి. దూరంలో కనిపిస్తోంది చిన్నదిగా ముచ్చటగా ఒక కాలేజీ. కాలేజీలో కనిపిస్తున్నారు ఉత్సాహపూరితులైన యువకులు.

నిర్మాల్యంగా ఉన్నట్లనిపించే పాత కాలపు భవనాల్లో వరసగా పొడవుగా గది వెనక గదులుంటాయి. గదులన్నీ చీకటిగా ఉంటాయి. గది గదికీ ఎదురెదురుగా ఉన్న తెరుచుకొన్న ద్వారాల్లోంచి దూరంలో ఒక చిన్న పెరడు కనిపిస్తుంది. అక్కడ తెల్లటి తులసికోటలో గుబురుగా పెరిగిన తులసిమొక్క ఉంటుంది. ఒక పక్కకి పచ్చటి బంతిపూల మొక్కొ, దానివెనకనే ఒక సన్నజాజి తీగా కనిపిస్తాయి. అక్కడ సీతాకోక చిలకలు ఎగురుతూ ఉంటాయి. అక్కడ ఎండ పచ్చగా ఉంటుంది. తులసికోటకి కొంచెం ముందుకి తళతళ మెరిసే ఇత్తడి బిందె ఒకటి బోర్లించి ఉంటుంది. బిందెమీద కూర్చొని ఒక అందాల ఆడపిల్ల ఏదో ఆలోచిస్తూ ఉంటుంది.

ఇంటి పొడవుకీ ఉండే ద్వారాల్లోంచి, గదులచీకటిలోంచి చూస్తోంటే ఆ పెరడు అతి నిశ్శబ్దంగా, ఎంతో మనోహరంగా, నిజంగా అక్కడ లేనట్టుగా, మూగ సినీమాలా, తెరమీది రంగుబొమ్మలా, నిద్రలో వచ్చిన సుఖమైన కలలా ఉంటుంది.

ఆ తొలిరోజుల కాలం అతీతంగానే కనిపిస్తోంది చింకిచాప మీద, మినుకుదీపం దగ్గర కూర్చొన్న సూర్యానికి ఆ సమయంలో.

రెండు సంవత్సరాలు దండయాత్ర చేసి మూడవయాత్రలో "మెట్టు" దాటి ఇంటర్లో ప్రవేశించిన రోజులవి.

ఎన్నెన్నో కొత్తముఖాలు కనిపిస్తాయనే ఉత్సాహంతో కాలేజీకి వెళ్లడం; కలక్కల్లాడే కాలేజీకి వెళ్లేసరికి కొత్త కొత్త ముఖాలు కనిపించడం; అంతటితో ఆ ఉత్సాహం ఇంకా ఎక్కువ అవడం—

బొమ్మల కొలువు పెట్టేముందు చెల్లా చెదరుగా పడేసిన బొమ్మల్లా ఉన్నారంతా. ఈ బొమ్మరంగు బావుంది. ఆ బొమ్మవేషం బావుంది. ఈ బొమ్మ ఎక్కడిది ? ఆ బొమ్మ ఏ వూరిది ?

అందరితోనూ మాట్లాడాలని ఉండడం; కొందరితో మాట్లాడ్డానికి మొహమాట పడ్డం; తమ హైస్కూల్ నుంచి వచ్చిన వారంతా కలసి అల్లరిచేయడం; అంతా కోలాహలంగా ఉండడం.

అదంతా కలకాదు. ఆరోజులు నిజంగా ఉండేవి. ఈబొమ్మల్లో మనుష్యులు నిజంగా ఉండేవారు.

ఈ లాంతరు వెలుగులో ఈ తూట్లుపడ్డ పాత అట్టమీద కనిపించే ఈ బొమ్మలే. ఈనీడలే ఆ రోజుల్లో కాలేజీలో ఎంతో గల్లంతు చేసినది.

యాభై ఉన్నాయి, గల్లంతుచేసిన నీడ బొమ్మలు.

మిగతావాళ్లు ?



ప్రిన్సిపాల్, లెక్చరర్స్ అండ్ ఫ్యూన్స్!

ప్రిన్సిపాల్ గారూ లెక్చరర్లూ దిగువని కుర్చీల్లో కూర్చున్నారు. వారివెనుక, వారికి ఎగువకి మూడు వరసల్లో మిగతా వారంతా ఉన్నారు. మీది వరసలో చెరోపక్కా, వంకపాగాలు పెట్టుకొని, మీసాలు దిద్దుకొని నిల్చున్న వాళ్లిద్దరూ కాలేజీ ఆఫీసు బంట్రోతులు. ఎడమవైపు నిల్చున్నవాడు ఫోటోలో కొద్దిగా చెదిరేడు కాని కాలేజీలో మాత్రం కదలకుండా స్తంభంవార నిద్రపోయేవాడు. ప్రిన్సిపాల్ పిల్చినా సరే బూతులు తిట్టుకోకుండా లేచేవాడు కాడు. రెండోవైపు నిల్చున్నాడే, అతడి కొడుకు మీదే ఆ రోజుల్లో ఏదో పోలీసు కేసు ఉండేది. అందుచేత ఇతడెల్లప్పుడూ బెంగగా కనిపించేవాడు. ఆ కేసు ఏమయింది? ఆ కొడుకు ఎక్కడున్నాడు? ఈ ఫ్యూన్స్ ఇద్దరూ ఏమయేరు?

ముందుండే కుర్చీల వరసలో మధ్యగా కూర్చున్న పెద్దమనిషే కాలేజీ ప్రిన్సిపాల్. బుట్టపాగా. అంగారుబొట్టు. నవ్వుముఖం. లాంకోటు. పంచె. మేజోళ్ళు. బూట్లు. అప్పటికే కాని యాభయ్యేళ్లుంటే ఇప్పటికింకా బతికి ఉంటాడా? ఆరోజుల్లో తన మనవరాలికోసం కాలేజీలో చదివే తనకులం పిల్లలందర్నీ పిల్చి భోగట్టా చేసేవాడు. ఆయన వెనకనే ముంగిలా ముఖం పెట్టుకొని నిల్చున్న 'లెక్కల కుర్రాడు' చివరికి ఆ పిల్లకి తాళికట్టి దానికొంప ముంచేడు. ప్రిన్సిపాల్ గారే కాని బతికి ఉంటే, మనవరాలి పెళ్లిగురించి తల్చుకున్నప్పుడు ఆయన ముఖంలో నవ్వన్నది కనిపించబోదు.

ప్రిన్సిపాల్ కి ఎడమవైపున ఏడుగురు లెక్చరర్లు. కుడివైపున ఏడుగురు లెక్చరర్లు వారిలో ఎక్కువ మందికి పాగాలూ, మీసాలూ, లాంకోట్లు, పంచెలు. అంతా భారీగా ఉండే మనుష్యులు. ఆ రోజుల్లో ఎంతో పెద్దవాళ్లల్లా, జీవితంలో బాగా పండిపోయిన వాళ్ళల్లా కనిపించేవారు. ఈ బొమ్మలో చూస్తే కొందరే ముసలివాళ్ళల్లా కనిపిస్తున్నారు. కొందరిది నడివయసు. కొందరిది యవ్వనం.

ప్రిన్సిపాల్ గారికి కుడివైపున, కెమేరా వైపు చూడ్డానికి భయపడి కాబోలు నేల వైపు చూస్తూ, సూటు తొడుక్కొని కూర్చున్నాయనే ఇంగ్లీషు లెక్చరరు. బొమ్మ చూస్తే ముప్ఫయ్యేళ్ళవాళ్ళా ఉన్నాడు. క్లాసువైపు చూడ్డానికి భయపడే కాబోలు, ఎటూ చూడకుండా ఏదో విధంగా పాఠం గొణిగేసేవాడు. శ్రీరామచంద్రా, ఇతగాణ్ణెందుకంతగా బాధపెట్టేవారా స్టూడెంట్సంతా?!

కుర్చీల్లో ఒక చివరికి, ఎడమకి కూర్చున్న వారిద్దరికీ అరవపాగాలున్నాయి. మీసాలు లేవు. తెలుగువాళ్ళల్లా లేరు, కారు. ఆఇద్దరూ "ఫిజిక్స్ కెమిస్ట్రీలు". "మమ్మల్ని తిట్టండి కావలిస్తే కొట్టండి. కాని, అయ్యలారా, మమ్మల్ని బతకనివ్వండి" అన్నట్టుగా చేతులు కట్టుకొని, నోళ్ళు కొంచెం వెళ్లాడవేసుకొని బెదురుగా చూస్తున్నారు.

ఇంగ్లీషు లెక్చరరు పక్కనే "క్రూరాత్ముడజామీళుడు" రీతిగా కనిపించే ఆయనే జూఆలజీ చెప్పలేని లెక్చరరు. వెడల్పు ఛాతీ, భయంకరమైన మీసాలు. సున్నపుతట్టలాంటి పాగా. అతను మిక్కిలి మంచివాడు, నెమ్మదైనవాడు. అతని దురదృష్టం ఏమిటో కాని అతనొక "పెళ్ళాల పులి" అయిపోయేడు. పెళ్లాం రావడం, పెళ్ళాం పోవడం. ఆరీతిగా అతనికప్పటికి ముగ్గురు భార్యలు చనిపోయేరు. తరువాత, నాల్గవతూరి వచ్చిన భార్యే అతనిపాలిట పెద్దపులి అయింది. సూర్యం పూరే ఆమెది.



బ్రూక్ లాక్స్

ఒక రాత్రిలో మిమ్ము సరిచేయును.

బ్రూక్లాక్సు చూపునకు, రుచికి రుచ్యమైన చాకొలెట్ వలె నుండును. అయినా కడుపులో పోటుగాని, మంటగాని కలిగించకుండా నమ్మకంగాను, సుఖముగా చెడుగులను తీసివేయును ఇది కుటుంబ సుఖ విరేచనకారి. బిడ్డలకు, పెద్దలకు కూడా మంచిది. ఎఱ్ఱ కార్టన్‌లో వుండే బ్రూక్ లాక్స్‌నే తప్పక అడగండి.



విరేచన బద్ధకాన్ని సరిచేయుటకు చక్కని సులభోపాయము.

వెస్ట్ మినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి తయారీ
ఏజెంట్లు :- ఓరియంటల్ మర్కంటైల్ ఏజెన్సీ,
99 - ఎ - ఆర్మీనియన్ వీధి, మద్రాసు. O. M. A. 11

ఆమె వచ్చిన తరువాత ఈ "పెళ్లాలపులి"నే ట్రెయిన్లో ఒకసారి చూసి పోలికే పట్టలేక పోయేడు సూర్యం.

కుడివైపు చివరినుండి ఒకటవ, రెండవ కుర్చీలలో వరుసగా కూర్చున్నవారు తెలుగు,

రత్నపురుషవేషం

(WITH CALCIUM & GOLD)

సువర్ణము మొదలగు భస్మములు చేర్చబడివి వికారుక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము అత్యుష్ణము, గుండెదడ. కాళ్లతీపులు మొదలగు సమస్త మేహములుహరించి బలమును, కాంతిని, నరముల పటుత్వము. అపరిమిత ధాతుపుష్టి నిచ్చును. అనేక యోగ్యతాపత్రములు గలవు.

20 తు డబ్బి రు. 3-12-0 పోస్టేజి 1-0-0

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

★ నీడలు ★

సంస్కృత పండితులు. లాంకోట్లు, పంచలు, పాగాలు. సంస్కృత పండితునిది కొంచెం ముసలి ముఖం. కాని బాగుగా గీసిన ముఖం. మంచి తిథి, మంచి వారం, మంచి నక్షత్రం, అన్నీ మంచిగా జతపడిన ముహూర్తంలో వచ్చే మంగలి కత్తికోసం ఎదురుచూసే ముఖం తెలుగు పండితునిది. వాళ్లిద్దర్నీ ఎవ్వరూ లెక్క చేసేవారు కారు. వారిద్దరూ ఎవ్వర్నీ లెక్క చేసేవారు కారు. "దేశభాషని తూలనాడేవారంతా చంకనాకి పోతార్రా వెధవాయిల్లారా" అంటూన్నట్టుగా ఉన్నారు సంస్కృత పండితులు. "బావగారు బాగా సెలవిచ్చేరు, మాతృభాషని తూలనాడే వెధవల గతికూడా అంతే" అంటున్నట్టుగా ఉన్నారు ఆంధ్ర భాషోపన్యాసకులు.

పండితుల పక్కనే టీ. బీ. తో బాధపడే హిస్టరీ లెక్చరర్ కూర్చున్నారు. అతని పక్కని కూర్చున్నందువల్ల టీ. బీ. ఎక్కడ అంటుకుంటుందోననే భయం చేతనో అన్నటు ఊపిరి బిగబట్టి కూర్చున్నాయన లాజిక్ లెక్చరరు. అదుగో మాథమెటిక్స్ లెక్చరరు. మనుష్యుల్లో ఎద్దువంటివాడు. లెక్కల్లోకూడా అంతే.

లెక్చరర్ల వెనక మూడు వరసల్లో నిల్చున్నారు విద్యార్థులు.

ది అండర్ గ్రాడ్యుయేట్స్!

మొదటివరసలో నేలని ఇరవయ్యొక్క మంది, ఆ వెనక బల్లలెక్కినవారు పద్దెనిమిది, ఆ మీదికి ఇంకా ఎత్తయిన బల్లమీద, బంట్రోతు లిద్దరూ అంగరక్షకులుగా చెరో పక్కా ఉండగా నిల్చున్న స్టూడెంట్సు పదకొండుగురు.

ఎవరు వీరంతా?

వీరే ఆనాటివారంతా.

అలా చూస్తోంటే మనసులో చెరిగిపోతోన్న గుర్తులు మళ్లీ కుదటబడుతున్నాయి. పోలికలు దొరుకుతున్నాయి. వెనకటి భోగట్టాలు, సంగతులు, జ్ఞప్తికి వస్తున్నాయి.

దాదాపు ఇరవయ్యేడు సంవత్సరాల క్రితం, ఒకనాటి సాయంకాలం, కెమెరా క్లిక్ చేసిన అరక్షణంలో రకరకాలుగా నిల్చొని చూస్తోన్నవారంతా అలాగే నిలబడి ఇంకా అలానే చూస్తున్నారు.

ఎక్కువమంది పల్చటి లేతమీసాలవారు. కొంతమందిది ఫ్రెంచికట్, ఒకనిది బొద్దుమీసం, కొంతమంది మిగతావారికంటె వయసులో బాగా పెద్దవాళ్లు. ఆ రోజుల్లో ంతో ఉత్సాహంగా ఉన్నవారే వీరంతా. ఆ ఛాయలు కొందరి ముఖాల్లో కనిపిస్తున్నాయి. ఎంతో అల్లరి చేసేవారు. వాళ్లే అల్పప్రజ్ఞలకి గొప్పపడిపోతూ ఉండేవారు. స్వల్పాతి స్వల్ప విషయాలకి తెగద్వేషించుకొనేవారు. అందరూ కూడా మధురమైన కలలు కనేవారు. చిన్నవో పెద్దవో ఆశలు పెట్టుకొనేవారు.

వారిలో చాలామందికి పీడకలలు తప్పించి కలలన్నీ ఎగిరిపోయేయి. ఆశలు అడియాసలయేయి. కాకపోతే ఆశలుగానే నిల్చిపోయేయి. కొంతమంది జీవితాలు మండి తగలడ్డాయి.

అల్పమైనదే అనుకోండి, కాని, ఏమయిపోయింది వారి ప్రజ్ఞ? ఏదీ వారి ఉత్సాహం? ఏరీ; వీరంతా ఎక్కడున్నారు? ఏ మారుమూలల్లో ఇరుక్కున్నారు? ఏ విధంగా బతుకుతున్నారు? ఏయే విధాల బతకలేక చస్తున్నారు? ఒక్కొక్కర్నీ చూడబోయి, అందర్నీ ఒక్కమాటుగా, మధ్యమధ్య ఒక్కొక్కర్నీ ప్రత్యేకంగా, అందర్నీ మళ్లీమళ్లీ చూస్తున్నాడు సూర్యం.

మీదివరసలో రెండు ఫెజ్ టోపీలు కనిపిస్తున్నాయి. ఒకతను ఏదో ఖాన్. పద్యాలు బాగా చదివేవాడు. ఈమధ్య ఆముదాలవలస స్టేషన్లో శవాకారంలో ప్రత్యక్షమయేడు. రెండో అతని పేరు ఏదో ఆచారి. క్లాసులో ఒక గర్ల్ స్టూడెంటైనా, ఆఖరికి మన సీనియర్స్‌కి ఉండేలాటి కాకిలాటి పిల్లయినా లేదుకదా' అని ఎప్పుడూ గోలపెట్టేవాడు. అతనికిప్పుడు ఆరుగురు ఆడపిల్లలు. 'ఛస్తున్నాననుకో భాయీ' అని ఒకసారి కనిపించి నప్పుడు చెప్పేడు. ఎక్కడో ఏ అరవై డెబ్భై రూకలకో అరవచాకిరీ చేస్తున్నాడు. మధ్యవరసలో తెల్లటిటోపీ పెట్టుకున్న కుర్రవాడి పేరు? రామారావ్. ఆ రోజుల్లో వాళ్ళనాన్న "కాంగ్రెస్ లో కలిసిపోయేడు." ఇతను "కమ్యూనిస్టుల్లో కలిసిపోయే" డని ఆమధ్య ఎవరో చెప్పేరు. ఆ వరసలోనే అతని పక్కనే వస్తాదుల్లా నిల్చున్న ముగ్గురూ బంతాట బాగా ఆడే వారు. వాళ్లపక్కని నిల్చున్న ఆరుగురూ పిలకలకి తాళ్ళు కట్టుకొని ముగ్గురేసిచొప్పున "కంబైన్డ్ స్టడీస్" చేసేవారు. పరీక్షలకీ, వాళ్ల ప్రాణాలకీ లంకె. చదివి పాసవకపోతే వాళ్లకి మరే అధారం లేదు. చదువుమీద బ్రతకవలసినవాళ్లు చచ్చేట్టు చదవక తప్పదు. ముందు వరసలో ఎడమచివర గుండులా నిల్చున్నవాడికి చదువుసంధ్యల్తో పని లేదు. వాడికి అప్పట్లో ఇద్దరు ముండలుండేవారట. ఆ వరసలోనే రెండవచివర నిల్చున్నవాని గుండే కనిపిస్తోంది కాని పిలక కనిపించడంలేదు. ఆ పంతులుకి అప్పటికి

ముగ్గురే పిల్లలు. ఆ వరసలోనే అతని పక్కగా వరసగా ఈవెనింగ్ డ్రస్‌లో నిల్చున్న అయిదుగురూ అయిదుగురు మనుష్యుల కొడుకులు కారు. అయిదుగురు ఆఫీసర్ల కొడుకులు. వాళ్ళల్లో వాళ్ళకి పడకపోయినా పైకి కలిసి కట్టుగా తిరిగేవారు. అదేవరసలో ముంగిముఖం వాని కుడిపక్కని ఏమీ ఎరగనట్టు నిల్చున్న ఈడురాని కుర్రవాడు పెద్ద చదువుకి ఇంగ్లాండు వెళ్ళేట్ట. పెళ్ళాడ్డం 'దొరసాన్ని' పెళ్ళాడేట్ట. ఇప్పుడు ఇరాన్‌లోనట పని చేస్తున్నాడు. అతగాడి పక్కనే ఉన్నవాడు పల్చగా ఉన్నాడు. జాలిగా చూస్తున్నాడు. అతను హాస్టల్లో చివరిగది కిటికీలోంచి ఎల్లప్పుడూ సముద్రంలోకి చూస్తూ ఉండేవాడు. బొద్దు మీసాలవాడు మొదటివరసలో మధ్యకి నిండుగా నిల్చున్నాడు. అతను, పాపం, మిక్కిలి అమాయకుడు. అతని ఎడమపక్కని నిల్చున్న అతని ప్రాణస్నేహితుడిది గొంగ ముఖం, దింపుడుమూపు. వాడి పక్కనే నిల్చున్నవాడు పల్చగా పొట్టిగా పిల్లిలా కనిపిస్తున్నాడే కాని అతనికి కనపడ్డ ఇంగ్లీషు వాణ్ణల్లా కాల్చేద్దామన్నంత కోపం ఉండేది. అతనికి ఎడమగా నిల్చున్నవాడు, కాలేజీలో ఏ మీటింగు జరిగినా తన పిల్లి గొంతుకతో ప్రార్థన పాట పాడి తీరవలసిందే. వీరిలో ఎవరో కాని ఒక కవి ఉండాలే. కనిపించడేం?

లాంతరు వెలుగు తగ్గుతోందా అని అటు వైపు అనుమానంగా చూసి ఫోటోని దీపానికి ఇంకొంచెం దగ్గరగా పెట్టి చూసేడు సూర్యం.

ఫోటోలో ఉన్న వారిలో చాలామంది ఉత్సాహంతో, ఏ కొద్దిమందో కొంత భయంతో, మొత్తంమీద అందరూ కూడా ఎక్కువ క్యూరియాసిటీతో చూస్తున్నారు.

"వారిభవిష్యత్తులోకి కాబోలు"

మా జీవితాల్లో ముందుకి ఏంజరుగుతుంది? ఏంజరుగుతుందో ఏమైనా కనిపిస్తోందా? అన్నట్టుగా అంతా చూస్తున్నారు.

ఆగకుండా ఎక్కడకో ఎగిరిపోతోన్న కాలంలోంచి లాగి నిలవేసి ఈ ఫోటోలో ఈరీతిగా బంధించిన ఆ ఆగిపోయిన ఒక్క క్షణంలో తమ భవిష్యత్తులోనివి ఏం కనిపించినట్టు వారికి?

నిజంకనిపిస్తే ఇలా ఉండరే వీరంతా!

ఆనాటి సాయంకాలం వారికి చాలా విషయాలు కనిపించి ఉండవు. ఎన్నో సంగతులు తెలిసి ఉండవు. ఊహించుకోనైనా ఉండరు. ఆరోజు తరువాత ఈ మధ్యకాలంలో వారి జీవితాల్లో జరిగినవి, తాను తెలుసుకొన్నవి, చాలా విషయాలు స్ఫురణకి వచ్చాయి సూర్యానికి.

తన కొడుకుమీద కేసు ఏమవుతుందో,

సాతాని జియ్యరు — కార్యంపూడి కృష్ణమూర్తి, (పేరాల).

ఆ ఆఫీసర్ ప్యూన్‌కీ; తన మనవరాలి గొంతు కోసేవాడు తన వెనకనే ఉన్నాడని, ప్రిన్సిపాల్ గారికీ; పెద్దపులి తన నాలుగో పెళ్ళాం రూపంలో వస్తుందని, ఆ జూఆలజీ లెక్చరర్‌కీ; తిండిలేక చస్తానని, మధ్యవరసలో ఉన్న ఆ పొడవాటి కుర్రవానికీ; ఈర్ష్యతో, కావేషీతో, కత్తిగట్టి తన కుడికాలు విరగ్గొడతారని, ముగ్గుర్లోనూ మధ్యనున్న ఆ ఫుట్‌బాల్ ఛాంపియన్‌కీ; బికార్నై బిచ్చమెత్తుకుంటానని, పైవరసలో పిల్లిలా కనిపించే పడుచువానికీ; లోకానికొక ఆఖరి ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకొంటానని, కిటికీలోంచి ఎప్పుడూ సముద్రంలోకి చూసే ఆ పల్చటి పిల్లవానికీ, మూడోకూతురు ముండమోస్తుందని, ఆ పిలకపంతులుకీ; ఆరుగురూ ఆడపిల్లలే పుడతారని ఆ ఆచారికీ; వర్క్‌షాప్‌లో కుడిచెయ్యి తెగిపడుతుందని, రెండోవరసలో నలుగులా నిల్చున్న చిన్నవానికీ; పక్కనే నిల్చున్న తన ప్రాణస్నేహితుడే తన భార్యని చెరుపుతాడని, ఆ బొద్దుమీసాల వానికీ—

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టమును నివారించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ ఎబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

తెలియవు. ఆ సాయంకాలం ఆయా విషయాలు వారెవ్వరికీ తెలియవు.

ఏం జరుగుతుందని చూస్తున్నారో ఆ కాలం అప్పుడే చాలామట్టుకు జరిగిపోయింది. వా రెదురుచూస్తోన్న ఆ భవిష్యత్తు వారిలో చాలామందికి పెనభూతంఅయింది.

"ఈ కుర్రవాడిక్కూడా అంతే"

చివరివరసలో కుడివైపు 'బంట్రోతు' పక్కనే నిల్చొన్నకుర్రాడు చేతులుకట్టుకొని, తలకొంచెం ఎత్తి "ఏముంది నా జీవితంలో?" అన్నట్టుగా, మిక్కిలి కుతూహలంలో చూస్తున్నాడు. కుడివైపుకి ఎత్తుగా లేచిన క్రాపింగు పక్కలకి పోగాజారిన కనుబొమలు కొంచెం విప్పారినకళ్లు కిందికి దిగుతూ ఎత్తుగాలేచిన ముక్కు. ఒక్కరవి తెరుచుకొన్న నోరు ఏం కనిపించింది. ఆ సమయంలో ఆ కుర్రవాడికి?

ఏం చూసేడో!

పెళ్లి ఊరేగింపు

ఫోటో :— టి. సత్యనారాయణ, (పిప్పర).

కాని, ఆ క్షణంలో, భవిష్యత్తులోకి చూస్తోన్న అతడి కళ్ళకి టైపుమెషీన్లు మాత్రం కనిపించి ఉండవు.

ఊc హూc! అవి కనిపించలేదు.

అంతేకాదు.

తల తిరుగుడు సుబేదార్ మేజర్‌కి లెంప కాయలాగిన తనతండ్రి జెయిలుకి పోతాడనీ, అంతటితో ఆ రోజే తను చదువాపవలసి వస్తుందనీ, ఆ వెంటనే టైప్ రైటింగ్ నేర్చుకోవలసి ఉంటుందనీ, ముక్కుపొడుం వేసే గదుల్లో ఉద్యోగం చేయక తప్పదనీ, తాళి కట్టి తెచ్చుకున్న పువ్వులాటిపిల్ల, వత్తిలా ఎండిపోతుందనీ, ఇద్దరుపిల్లలూ ఎలా వచ్చిన వాళ్లు అలా వెళ్లిపోతారనీ, ఇంట్లో నోళ్ళన్నీ ఎప్పుడూ తెరుచుకొనే ఉంటాయనీ, కంపెనీలచేత మనుష్యులు దివాలా తీయిస్తారనీ, నడివయసు దాటేక నట్టడవిలో కొత్త కాపరం పెట్టవలసి వస్తుందనీ......

చాలా విషయాలు కనిపించలేదు. చాలా భోగటాలు తెలియవు ఆకుర్రవాడికి ఆ సాయంకాలం.

పదిగంటల రాత్రి చాలా సేపయింది దాటిపోయి.

ఫోటోలో ఆ కుర్రవాణ్ని కొంతసేపు చూసి, సందుగుపెట్టె మూతకి లోపలి భాగంలో ఉన్న కరిగిపోయిన అద్దానికి ముఖాన్ని దగ్గరగా పెట్టుకుని ఒక్కసారి చూసుకొన్నాడు.

చూసుకొని "అయ్యో! పోలికేలేదు" అనుకున్న సూర్యానికి జ్ఞప్తికి వచ్చింది ఒక విషయం.

గుంపులుగుంపులుగా చేరిన జనమంతా సంభ్రమంగా నిల్చొని చూస్తూఉంటారు. కళ్ళకి గంతలు కట్టుకొని, మధ్యని కూర్చొన్న కుర్రవాణ్ని, నాటు ఫిడేలు వాయించడం టక్కున ఆపిన గారడీవాడు వేస్తాడు ప్రశ్న.

"అబ్బాయ్! సూర్యకళా? చంద్రకళా?"

గారడీవాని ప్రశ్న. గుంపులో కుర్రవాడి కెదురుగా నిల్చొన్న వెంకటసూర్యం చెవుల్లో గింగురుమంది. ఇప్పటికీ గింగురు మంటోంది.

ఏమంటాడు ఆ కుర్రవాడు? తనని చూపిస్తే ఏమంటాడు?

"ఉస్తాద్ జీ సూర్యకళా కాదు. చంద్రకళా గాదు. ఇది ప్రేతకళ"

ఫోటోని మరొక్కసారి చూసి, దాన్ని పక్కగా పెట్టి నిట్టూర్చిన వెంకటసూర్యం, పెట్లోంచి మిగతా కాయితాల్ని మెల్లగా తీయనారంభించేడు.